ప్రభాత

తెలుగు దినపత్రిక

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

JAYABHERIDAILY.COM

24-10-2024
గురువారం
మల్కాజిగిరి

సంపుటి : 02 | సంచిక : 49 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి



# ప్రియాంక నామినేషన్

వయనాడ్ పార్లమెంట్ స్థానానికి ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి ఆమె భర్త రాబర్ట్ వాద్రా, పిల్లలు హాజరయ్యారు. అంతేకాకుండా ప్రియాంక వెంట ఆమె తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పలువురు అగ్రనేతలు కూడా హాజరయ్యారు. స్థానిక నేతల సమక్షంలో ప్రియాంక గాంధీ నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు.

**జయభేరి, తిరువనంతపురం, అక్టోబరు 23:**

నామినేషన్ కార్యక్రమానికి ముందు వయనాడ్ కల్పేటలో మెగా రోడ్‌షో నిర్వహించారు. కాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ, వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి గెలుపొందారు.. రెండు సీట్లలో గెలుపొందడంతో రాహుల్ వాయనాడ్ సీటును వదులుకున్నారు. వయనాడ్ సీటు ఖాళీ కావడంతో ఇక్కడ ఉప ఎన్నిక జరుగుతోన్న విషయం తెలిసిందే..రోడ్ షో అనంతరం ఓ సభలో ప్రియాంక గాంధీ ప్రసంగిస్తూ.. తొలిసారిగా తన కోసం తాను ప్రచారం చేసుకుంటున్నట్లు తెలిపారు. తన సోదరుడు రాహుల్ గాంధీ విద్వేషానికి వ్యతిరేకంగా ప్రయాణించాడని.. వాయనాడ్ అభ్యర్థిగా తనకు మద్దతు ఇచ్చినందుకు యూడీఎఫ్, కాంగ్రెస్ నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రతి సందర్భంలోనూ తాను వాయనాడ్‌కు అండగా ఉంటానన్నారు. ఈ సరి కొత్త ప్రయాణం లో ప్రజలే తనకు మార్గదర్శకమన్నారు. తనకు 17 సంవత్సరాల వయస్సు నుంచి.. దాదాపు 35 సంవత్సరాలుగా వివిధ ఎన్నికల కోసం ప్రచారం చేస్తున్నానని.. ఇంతకాలం తన తల్లి, సోదరుడు, తన పార్టీ కార్యకర్తల కోసం ప్రచారం చేశానని.. ఇప్పుడు స్వయంగా ప్రచారం చేసుకోవడం ఇదే తొలిసారం టూ ప్రియాంక

...మిగతాది 2 లో

# ప్రధాని మోదీతో జిన్‌పింగ్ భేటీ..



**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 23:**

రష్యాలోని కజాన్ నగరంలో బ్రిక్స్ సదస్సు జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిక్ సమ్మిట్ 2024 కోసం రష్యాకు వెళ్లారు. మోదీకి రష్యాలో ఘన స్వాగతం లభించింది. తాను బస చేస్తున్న హోటల్ కు చేరుకున్న మోదీకి ప్రవాస భారతీయులు త్రివర్ణ పతాకాలతో సాదర స్వాగతం పలికారు. అక్కడే వారితో కొద్దిసేపు ఆయన సంభాషించారు. కాసేపటి తరువాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా అలింగనం చేసుకున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా ఈ సమ్మిట్ కు హాజరయ్యారు. అయితే, మోదీ, జిన్‌పింగ్ మధ్య అధికారికంగా ద్వైపాక్షిక భేటీ ఉంటుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేకరులకు ధ్రువీకరించారు.తూర్పు లడఖ్ లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) పై 2020 నుంచి కొనసాగుతున్న వివాదానికి స్వస్తి పలుకుతూ ఇరు దేశాల మధ్య తాజాగా ఓ ఒప్పందం కుదిరింది. చైనా రాయబారులు మంగళవారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం అమలుకు భారత్ తో కలిసి పనిచేస్తామని చైనా విదేశాంగ మంత్రి లిన్ జియాన్ పేర్కొన్నారు. దీంతో బ్రిక్స్ లో జరిగే ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ల అధికారిక ద్వైపాక్షిక భేటీలో తాజా ఒప్పందంపై చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.గతేడాది 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, జీ జిన్‌పింగ్ మధ్య చివరి భేటీ జరిగింది. దీనికి ముందు 2020 సంవత్సరంలో ఇద్దరు నేతలు జీ20 సమ్మిట్ లో కలుసుకున్నారు. అయితే, జీ20 సమ్మిట్ లో ఇద్దరు నేతల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక సమావేశం జరగలేదు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొంటున్న సమయంలో మోదీ, జీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగే అవకాశం ఉంది. అదే జరిగితే ఐదేళ్ల తరువాత అధికారికంగా ద్వైపాక్షిక సమావేశం జరిగినట్లవుతుంది.

# మహిళలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు

- ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు
- ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోదం



**జయభేరి, అమరావతి, అక్టోబర్ 23:**

ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ముఖ్యంగా ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం మహిళలకు ఉచిత సిలిండర్లను కానుకగా ప్రకటించింది. ఏడాదికి మూడు సిలిండర్లను ఒకే సారి కాకుండా నాలుగు నెలలకు ఒకటి చొప్పున అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే సిలిండర్‌కు డబ్బు చెల్లిస్తే 48 గంటల్లో తిరిగి వారి ఖాతాల్లో

...మిగతాది 2 లో






# డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ

- అందుకే వాళ్లిద్దరికీ కావాల్సిన పనులను చక్కబెడుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 23:**

రేవంత్ రెడ్డి దృష్టిలో డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అందుకే వాళ్లిద్దరికీ కావాల్సిన పనులను చక్కబెడుతూ వారి చల్లని చూపు తనపై ఉండేలా చూసుకుంటున్నారని ఫైరయ్యారు. ప్రధాని ఆదేశానుసారమే రేవంత్ నడుచుకుంటున్నారని చెప్పారు. బడేభాయ్ ఆజ్ఞలను సీఎం తూచా తప్పకుండా పాటిస్తున్నారని, అదాని సంతృప్తి కోసం ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబట్టారు. అదానికి మేలు చేసేలా రేవంత్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. అందుకే సీఎం చేసే దుర్మార్గాలపై బీజేపీ మౌనంగా ఉంటుందంటూ ఎక్స్ వేదికగా ఫైరయ్యారు.'రేవంత్ రెడ్డి దృష్టిలో డబుల్ ఇంజన్ అంటే = మోదీ + అదానీ. అందుకే వాళ్లిద్దరికీ కావాల్సివన పనులను చక్కబెడుతూ వారి చల్లని చూపు తనపై ఉండేలా చూసుకుంటున్నారు. మూసీ పుట్టిన

...మిగతాది 2 లో

# లక్షా కోట్ల బస్సు మిషన్



**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 23:**

రూ. 1.75 లక్షల కోట్ల ఖర్చుతో ప్రభుత్వం మెగా బస్ మిషన్..అర్బన్ మొబిలిటీ మిషన్‌లో ఎలక్ట్రిక్ బస్సులు, బస్ స్టాప్‌లు, టెర్మినల్స్, డిపోలతో సహా సంబంధిత మౌలిక సదుపాయాలు సిద్ధం చేయబడతాయి. దేశంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసింది. దీని కోసం

...మిగతాది 2 లో



# 7.058 కేజీల గంజాయి పట్టివేత

- ఆరుగురి అరెస్టు.. ఇద్దరు కీలక వ్యక్తుల అరెస్టు

**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్లో నాలుగు కేసుల్లో 7.058 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంలతో పాటు ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు కీలక వ్యక్తులను అరెస్టు చేశారు. మరో కేసులో తొమ్మిది గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ను స్వాధీనం చేసుకున్నారు. కేకేనగర్, బండ్లగూడ ప్రాంతంలో 1.500 కేజీల గంజాయిని, గుడి మల్కాన్పుర నల్ల పోచమ్మ గుడి

...మిగతాది 2 లో

# కేసీఆర్ లేకుండా రాజకీయాలు



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 23:**

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ ఫిజికల్ ప్రజెన్స్ లేకుండా కీలకమైన పరిణామాలు జరిగిపోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తర్వాత ఫామ్ హౌస్ కు వెళ్లిన కేసీఆర్ అప్పటి నుండి చిన్న ప్రకటన కూడా రీలీజ్ చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో తన పేరుపై సోషల్ మీడియా ఖాతాలను

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రియాంక నామినేషన్

పేర్కొన్నారు. అవకాశం ఇస్తే వయనాడ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తానని వివరించారు.వయనాడ్‌ను నిలుపుకోవడం, కేరళ అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా కాంగ్రెస్ పావులుకదుపుతోంది.. దీనికోసం కాంగ్రెస్ అగ్ర నాయకత్వం వయనాడ్‌లో మెగా షో నిర్వహించింది.. అగ్రనేతలంతా ప్రియాంక గాంధీ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.. వయనాడ్‌ను తిరిగి నిలబెట్టుకోవడం.. త్వరలో జరగబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేతలంతా రంగంలోకి దిగారు.. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టుగా ఇటు వయనాడ్‌ను.. అటు కేరళను తన ఖాతాలో వేసుకోవడానికి పావులు కదుపుతోంది. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేరళ వరకు మంచి ఫలితాలు సాధించింది కాంగ్రెస్. కేరళలో 20 ఎంపీ స్థానాలు ఉంటే.. 18 సీట్లను కాంగ్రెస్ కూటమి UDF గెలుచుకుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న LDF.. ఒకే ఒక్క స్థానానికే పరిమితమైంది. దాంతో, కేరళలో ఈసారి తమదే అధికారమన్న ధీమాతో ఉంది కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ముందుకువెళ్తోంది..వయనాడ్ గత సంవత్సరాల నుంచి కాంగ్రెస్ అడ్డాగా మారింది. 2009 నుంచి ఇక్కడ కాంగ్రెస్ గెలుస్తూ వస్తోంది. 2019లో సుమారు 65శాతం ఓట్లతో రాహుల్‌గాంధీ విజయం సాధించగా.. 2024లో దాదాపు 60శాతం ఓట్ షేర్‌తో ఆ ఫీట్‌ను పునరావృతం చేశారు. దాంతో, ఇప్పుడు ప్రియాంకాగాంధీ గెలుపు లాంఛనమేనన్న మాట వినిపిస్తోంది.

## డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ

ప్రాంతం దామగుండం వద్ద 12 లక్షల చెట్లను నరికేందుకు చర్యలు తీసుకున్నారు. 2900 ఎకరాల అటవీ భూమిని మోదీ ఆదేశాలనుసారం ఆయనకు అప్పగించారు. మూసీ పుట్టే ప్రాంతం నాశనమైనా సరే తన బడేభాయ్ ఆజ్ఞను మాత్రం పాటిస్తున్నారు. ఇటు మూసీ దిగువన రామన్నపేటలో అంబుజా సిమెంట్ ప్లాంట్ కోసం బూటకపు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం ద్వారా అదానిని సంతృప్తి పరుస్తున్నారు.నిజానికి ఈ భూమిని తెలంగాణలో డ్రై పోర్ట్ కోసం కేటాయించటం జరిగింది. కానీ మోదీ, అదానీ కోసం ఈ ప్రభుత్వం ఇష్టానుసారంగా అక్కడ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పనిచేస్తున్నది. దీనికి ప్రతిఫలంగా రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ ప్రాజెక్ట్ సహా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే అన్ని దుర్మార్గాలు, అవినీతిపై బీజేపీ మౌనంగా ఉంటుంది' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కేసీఆర్ లేకుండా రాజకీయాలు

ప్రారంభింపచేశారు. కానీ అందులో పోస్టులు పెట్టడం ఆపేశారు. అసలు రాజకీయంగా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. పార్టీ నేతలకూ ఆయన సలహాలు, సూచనలు ఇస్తున్న సూచనలు కూడా కనిపించడం లేదు. పూర్తిగా కేటీఆర్ మాత్రం ఒంటరిగా పార్టీని లాగుతున్నారు. మధ్యలో హరీష్ కూడా తన వంతు సాయం చేస్తున్నారు. అయితే మొత్తం కేటీఆరే కనిపిస్తున్నారు. కల్వకుంట్ల కవితకు బెయిల్ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వస్తారన్న ప్రచారం జరిగింది. పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయని కారణంగా రైతుల్లో ఉన్న అసంతృప్తిని ఉద్యమంగా మార్చేందుకు ఆయన సిద్ధమవుతున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెప్పాయి. ఒకటి రెండు రోజుల్లో టూర్ షెడ్యూల్ రెడీ అవుతుందని కూడా అన్నారు కానీ రెండు నెలలు గడుస్తున్నా ఆయన బయటకు రాలేదు. వస్తారన్న నమ్మకం కూడా ఇప్పుడు బీఆర్ఎస్ నేతలకు లేదు. దీనికి కారణం కేటీఆర్ కూడా .. కేసీఆర్ వస్తారని ఉద్యమాలు చేద్దామని చెప్పడం లేదు. ఎవరైనా కేసీఆర్ వస్తే బాగుండనే సహాలిస్తున్నా వెంటనే తుంచేస్తున్నారు. కేసీఆర్ లేని లోటును తీర్చేలా తానే ప్రతీ దానికి ముందు ఉండేలా చురుకుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాజకీయాలు చాలా వేడి మీద ఉన్నాయి. ఒక్కో అంశం హాట్ టాపిక్ అవుతోంది. మొదట రుమమాఫీ అంశంతో బీఆర్ఎస్ ఉద్యమం చేసినంత పని చేసింది. ఈ కారణంగా అందరికీ రుమమాఫీ కాలేదని.. కొంత మందికి పెండింగ్ ఉందని ప్రభుత్వం అంగీకరించాల్సి వచ్చింది. తర్వాత కేటీఆర్ పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల దుమారం రేగింది. అది కేసీఆర్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టే విమర్శలే. అయినా స్పందించలేదు. తర్వాత గ్రూప్ వన్ వివాదం తెరపైకి వచ్చింది. అప్పటికి మూసీ వివాదం రేపిన చిచ్చు అలాగే ఉంది. మరి కొంత కాలం ఈ మూసీ వివాదం ఉంటుంది. అయినా కేసీఆర్ వైపు నుంచి కనీస స్పందనలేదు. పూర్తిగా రాజకీయాలపై కేసీఆర్ ఇప్పుడు వ్యతిరేకతతో ఉన్నారని ఆయన స్పందించడానికి కూడా సిద్ధంగా లేరని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.కేటీఆర్ తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. అందువల్ల ఆయన రాజకీయాల్లో ఢక్కా మొక్కీలు ఎదుర్కోలేదు. ఇప్పుడు అసలైన ప్రతిపక్ష నేతగా అనేక సవాళ్లను ఆయన ఎదుర్కోవాల్సి ఉంది. ఇప్పుడు ఎన్నో ఎదురు.దెబ్బలి తిని రాటుదేలితేనే రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందన్న ఉద్దేశంతో కేటీఆర్‌కు ఫుల్ చార్జ్ ను కేసీఆర్ అప్పగించారని అంటున్నారు. ఎంతో క్లిష్టమన సందర్భంలో తప్పి.. ఇతర విషయాల్లో కనీసం సలహాలు కూడా ఇవ్వడం లేదని మొత్తం కేటీఆర్ సామర్థ్యానికి వదిలేశారని చెబుతున్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు తనను తాను నిరూపించడానికి ఎలాంటి సవాళ్లనైనా స్వీకరించేందుకు సిద్దంగా ఉన్నారని ..అంటున్నారు. కేసీఆర్, కవిత ఇప్పుడల్లా మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్ లోకి వచ్చే చాన్స్ లేదని అంటున్నారు.

## లక్షా కోట్ల బస్సు మిషన్

భారతదేశంలోని అన్ని నగరాల్లో 100,000 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించాలని యోచిస్తోంది. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రణాళిక పూర్తవుతుంది. ఈ ప్లాన్‌కు భారత్ అర్బన్ మెగాబస్ మిషన్ అని పేరు పెట్టారు. వీరి బడ్జెట్ రూ.1.75 లక్షల కోట్లు. ఈ అర్బన్ మొబిలిటీ మిషన్‌లో ఎలక్ట్రిక్ బస్సులు , బస్ స్టాప్‌లు, టెర్మినల్స్, డిపోలతో సహా సంబంధిత మౌలిక సదుపాయాలు సిద్ధం చేయబడతాయి. కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడమే కాకుండా.. మిషన్‌లో 5,000 కిలోమీటర్ల నడక, సైక్లింగ్ రోడ్ల నిర్మాణం ఉంటుంది. ఈ మొత్తం ప్రాజెక్ట్ ప్రత్యేకతలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.మిషన్ 2025 లో ప్రారంభించబడుతుంది. 2029 30 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ మిషన్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజా రవాణా వాటాను పెంచాలని కేంద్రం అనుకుంటుంది. తద్వారా ఎక్కువ మంది ప్రజలు తమ వ్యక్తిగత వాహనాలను బయటకు తీయకుండా దానికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభిస్తారు. ఒక మిలియన్ కంటే ఎక్కువ నగరాల్లో కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టడం ద్వారా 2030 నాటికి మొత్తం మోటరైజ్డ్ ట్రిప్‌లలో 60 శాతానికి, 2036 నాటికి 80 శాతానికి ప్రజా రవాణా మోడ్ వాటాను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. నాన్‌మోటరైజ్డ్ ట్రిప్స్ అంటే సైకిల్, వాకింగ్ ట్రిప్‌లను 2030 నాటికి మొత్తం పట్టణ పర్యటనలలో కనీసం 50 శాతానికి పెంచాలి.ప్రజలు సైకిళ్లను ఉపయోగించడం ద్వారా బస్ స్టాప్‌లు, పని ప్రదేశాల మధ్య దూరాన్ని తగ్గించడానికి రవాణా సాధనంగా సైక్లింగ్‌ను ప్రోత్సహించాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఇందుకోసం సైక్లింగ్ ట్రాక్‌లు, సైకిళ్ల నిర్మాణానికి అద్దెకు కూడా మిషన్ నిధులు మంజూరు చేస్తుంది. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతీయ నగరాల్లో 56 శాతం కంటే ఎక్కువ ప్రయాణాలు 5 కి.మీ కంటే తక్కువ పొడవు ఉన్నాయి. ఈ ట్రిప్పులను మోటారు రహితంగా చేయడం ద్వారా, అంటే గుర్తించబడిన మార్గాల్లో సైక్లింగ్ చేసే అవకాశాన్ని అందించడం ద్వారా దీనిని పరిష్కరించాలని మిషన్ యోచిస్తోంది.మిషన్ కోసం బడ్జెట్ రూ. 1.75 లక్షల కోట్లు - ఇందులో బస్ కార్యకలాపాల కోసం రూ. 80,000 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్‌గా.. ఐదేళ్ల కాలంలో బస్ స్టాప్‌ల వంటి సహాయక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి రూ. 45,000 కోట్లు ఉన్నాయి. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒక మీడియా నివేదికలో మాట్లాడుతూ ప్రజా రవాణాను ఇష్టపడే రవాణా మార్గంగా మార్చడం, నడక, సైక్లింగ్‌ను ప్రోత్సహించడం దీని లక్ష్యం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం ఈ మిషన్ మూడు ప్రధాన లక్ష్యాలు. భారతదేశంలో 65 మిలియన్లకు పైగా నగరాలు ఉన్నాయి. వీటిని మిషన్ లక్ష్యంగా చేసుకుంటుంది.

## ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు

వేయాలని నిర్ణయించారు.. అదేవిధంగా ఉచిత ఇసుకపై జిల్లా మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని, ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని సూచించారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించాలని, ఆలయ కమిటీల్లో సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు ఆమోదం తెలిపింది. శారదా పీఠం భూకేటాయింపుల రద్దుకు ఆమోదం ప్రకటించింది. ఎర్రమట్టి దిబ్బల తవ్వకాల్లో అక్రమాలపై చర్యలకు కమిటీ వేయాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది.

# దూసుకొస్తున్న దానా తుఫాను

**తమిళనాడులో ఈశాన్య రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో రాయలసీమలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మంగళవారం ఉదయానికి వాయుగుండంగా, సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా బలపడిన విషయం తెలిసిందే.**



**జయభేరి, విశాఖపట్టణం, అక్టోబరు 23:**

బుధవారం ఉదయానికి తుపానుగా మారింది. ఈ తుపానుకు 'దానా' అని ఐఎండీ పేరును సూచించింది. దానా ప్రభావంతో ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. దీంతో భారత వాతావరణ శాఖ ఆయా రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. గురువారం తెల్లవారు జామున తీవ్ర తుపానుగా రూపాంతరం చెందొచ్చునని.. గురువారం అర్ధరాత్రి తరువాత ఒడిశాలోని పూరీ, పశ్చిమ బెంగాల్ లోని సాగర్ ద్వీపం మధ్యలో తీరం దాటొచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం ఒడిశాలోని పారాదీప్ కు ఆగ్నేయంగా 670 కిలో మీటర్లు, పశ్చిమ బెంగాల్ లోని సాగర్ ఐల్యాండ్కు దక్షిణ - ఆగ్నేయంగా 720 కిలో మీటర్లు, బంగ్లాదేశ్ లోని ఖేపుపురకు దక్షిణ - ఆగ్నేయంగా 700 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకరమైంది. గత ఆరు గంటలుగా గంటకు మూడు కిలో మీటర్లు వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా తుపాను కదులుతోంది.

> **ప్రస్తుతం ఒడిశాలోని పారాదీప్ కు ఆగ్నేయంగా 670 కిలో మీటర్లు, పశ్చిమ బెంగాల్ లోని సాగర్ ఐల్యాండ్కు దక్షిణ – ఆగ్నేయంగా 720 కిలో మీటర్లు, బంగ్లాదేశ్ లోని ఖేపుపురకు దక్షిణ – ఆగ్నేయంగా 700 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకరమైంది.**

తుపాను కారణంగా ఏపీలోనూ భారీ వర్షాలు కురవనున్నాయి.తుపాను తీరందాటే సమయంలో భీకర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

తీరం దాటిన తరువాత శుక్రవారం మధ్యాహ్నం వరకు తుపానుగా బలహీనపడి క్రమంగా తీవ్రత తగ్గి వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ తుపాను కారణంగా ఏపీలోని పార్వతీపురం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో వాయుగుండం నుంచి తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతుంది. తమిళనాడులో ఈశాన్య రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో రాయలసీమలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దానా తుపాను హెచ్చరికల నేపథ్యంలో పలు రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. తూర్పుకోస్తా రైల్వే పరిధిలో సుమారు 70 రైళ్లను రద్దు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె. సందీప్ తెలిపారు.

## 7.058 కేజీల గంజాయి పట్టవేత

ప్రాంతంలో 1.308 కేజీలు, దూ ల్పేట్లో 1.4 కేజీల గంజాయిని, చందానగర్లో 2.850కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ టీమ్లు బుధవారం పట్టుకున్నారు. గంజాయితోపాటు నాలుగు సెల్ ఫోన్లు , మూడు బైకులను స్వాధీనంచేసుకున్నారు. అరెస్టు కాబ డిన వారిలో భరత్సింగ్, గీతాబాయ్, క్రాంతి, నిరంజన్లతో పాటు కీలక నిందితుల్లో దూల్పేట్కు చెందిన గంజాయి డాన్ శీలాబాయ్, ఒరిస్సాకు చెందిన సుబాష్లు ఉన్నారు.తొమ్మిది గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ పట్టి వేత.. బెంగూళూరు నుంచి బ స్సుల్లో డ్రగ్స్ను తీసుకొని వచ్చిన ముందస్తుగా డ్రగ్స్ను బుక్ చేసుకున్నవారికి ఇచ్చి తిరిగి వెలుతున్న అజయ్ కుమార్ను ఎస్ టి ఎఫ్ సీఐ శిరిష బృందం లక్డికాపూల్ బ స్టాప్రాంతంలో పట్టుకున్నారు. వృత్తి రీత్యా అజయ్ కుమార్ వెల్డర్ పని చేసుకుంటాడు. బెంగూళూరు డ్రగ్స్ సప్లయర్స్ పలానా వ్యక్తికి డ్రగ్స్ ఇచ్చి రమ్మంటే వచ్చి డ్రగ్స్ ను బెంగుళూరు నుంచి హైదరాబాద్కు తీసుకువచ్చిఇస్తాడు. డ్రగ్ సరఫరా చేసినందుకు కొంత సొమ్ము చెల్లిస్తారు. ఈ అదనపు ఆదాయనికి ఆశపడిన అజయ్ బుధవారం ఎక్సైజ్ పోలీస్లకు పట్టుబడ్డారు. మొత్తంగా పట్టుబ డిన గంజాయి, డ్రగ్స్ విలువ రూ. 3.83లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. గంజాయి పట్టుకున్న టీమ్లను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్రెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ అసిస్టేంట్ కమిషనర్లు ఆర్. కిషన్, అనిల్కుమార్రెడ్డి, ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ అపరేషన్ దూల్పేట్ ఇంచార్జీ నంద్యాల అంజి రెడ్డి అభినందించారు.

## బాలింతలకు యోగ

### ధ్యానం పై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపు

**హనుమకొండ,అక్టోబరు 23:**

ఆరోగ్యవంత మైన జీవనశైలిలో భాగంగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ, ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు.వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఎన్నారై సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి, హనుమకొండ నిర్వహణలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాలపై శిక్షణ శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడే యోగ, ధ్యానం ఆసనాలతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పౌష్టికాహారం, యోగాసనాలు, ధ్యానం, ఇతర ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన వివిధ అంశాల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మండల స్థాయిలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మూడు పద్ధతులను గర్భిణీస్త్రీలు పాటించడం వలన శ్రేష్టమైన సంతానం కలుగుతుందని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఆర్యజనని అధ్యక్షులు డా॥ అనుపమ రెడ్డి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, కటంగూరు సత్యనారాయణ రెడ్డి, గైనకాలజిస్ట్ డా॥ కే.స్వరూపరాణి, జనరల్ ఫిజిషియన్ డా॥శివ సుబ్రహ్మణ్యం, పిల్లల డా॥విజయ్ కుమార్, జిల్లా శిశు సంక్షేమాధికారి, జయంతి, ఆర్యజనని నిర్వాహకులు ఆనేటి దశరథం, శ్రీమతి భద్ర, సేవా సమితి సభ్యులు, విష్ణువర్ధన్ రెడ్డి, కేవిరావు, రాధిక, అంజనీ దేవి, లక్ష్మీదేవి, అనిత, శ్రీలక్ష్మీ, పార్వతి, శిల్ప, అంగన్వాడీ టీచర్లు ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పబ్ కి వెళ్తే.. అడ్డంగా బుక్కైనట్టే...



- ఒంటరిగా పబ్ కు వెళ్తే..
- పరిచయం లేకుండానే
- అమ్మాయిలు పక్కకొస్తున్నారు..
- సొల్లు కార్చి.. తీరా జేబులు
- చూసుకునేసరికి..చెవులు
- దద్దరిలే మ్యూజిక్. కళ్ళు
- మిరమిట్లు గొలిపే లైటింగ్..
- ఒకరి కాదు ఇద్దరు కాదు..
- వందల మంది.. తాగేవాళ్లు
- తాగుతుంటారు. తూగే వాళ్ళు
- తూగుతుంటారు. మొత్తంగా
- అదొక నిషా రాజ్యం.
- వ్యసనపరులు ఇష్టానుసారంగా
- వ్యవహరించే మత్తు ప్రపంచం.
- అలాంటి ప్రపంచంలో అడుగు
- పెట్టే వాళ్లకు మత్తు లభించే
- సంగతేమోగాని.. జేబులకు
- చిల్లు పెట్టే కార్యం మాత్రం
- దర్జాగా సాగిపోతోంది.

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 23:**

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో గచ్చిబౌలి, బంజారా హిల్స్, మాదాపూర్ వంటి ప్రాంతాలలో పబ్ లకు కొదవ ఉండదు. పైగా ఈ ప్రాంతాలలో ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉంటారు. కాస్త విశ్రాంతి పొందాలని పబ్ లకు వెళ్లేవారు నిలువు దోపిడీకి గురికావాల్సి వస్తోంది. పబ్ కు వెళ్ళిన వెంటనే పక్కనే ఒక అందమైన అమ్మాయి పరిచయం లేకపోయినప్పటికీ పలకరిస్తుంది. ఆ తర్వాత ఓ నవ్వు నవ్వి వివరాలను తెలుసుకుంటుంది. తన బాయ్ ఫ్రెండ్ రాలేదని.. ట్రాఫిక్ జామ్ లో చిక్కుకుపోయాడని కల్లబొల్లి కబుర్లు చెప్పి మాటల్లో పెడుతుంది. ఇవన్నీ నిజమేనని సొల్లు కార్చితే.. చేయాల్సిన పని మొత్తం చేసేసి వెళుతుంది. ముందుగా మాటల్లో పెట్టి.. ఆ తర్వాత వలపు బాణాలు వేస్తుంది. కౌగిట్లోకి తీసుకొని.. అందరు చూస్తుండగానే ముద్దులు పెడుతుంది. ఆ తర్వాత సిగరెట్ వెలిగించి... తను కూడా దమ్ముల మీద దమ్ములు లాగుతుంది. ఆ తర్వాత చీర్స్ అంటూ మందు తాగుతుంది. చేతిలో చేయి వేసి కాలు కదుపుతుంది. రొమాన్స్ చేద్దామంటూ కాలు మీద కాలు వేస్తుంది. ఆ తర్వాత ఆ మైకం నుంచి సదరు వ్యక్తి తేరుకునే లోగానే మాయమవుతుంది. ఈలోగానే పబ్ నిర్వాహకులు బిల్లు చేతులో పెడుతున్నారు. వేలకు వేలను వసూలు చేస్తున్నారు.హైదరాబాదు నగరంలోని పలు పబ్ లలో ఈ తరహా దందా దర్జాగా సాగుతోంది. అయితే ఇలాంటి వ్యవహారాలపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. పబ్ ల నిర్వాహకులు ఏమాత్రం మారడం లేదు. పైగా ఇతర ప్రాంతాల నుంచి అందమైన యువతులను తీసుకొచ్చి.. ఇలాంటి చీకటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఓ పబ్ లో నిర్వాహకులు ఇలాంటి వ్యవహారాలు చేపట్టి కస్టమర్ల నుంచి భారీగా లాగారు. బంజారాహిల్స్ లోని ఓ పబ్ లో అమ్మాయిలను తీసుకువచ్చి దర్జాగా ఆ సాంఘిక కార్యకలాపాలు చేపట్టారు. ఇక ఇటీవల ఓ పబ్ లో పోలీసులు దాడులు చేశారు. 42 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో 20 మంది వివాహితులు.. 22 మంది యువతులు. వీరంతా కూడా ఆర్థిక అవసరాలకు పబ్ కు వెళ్తున్నారు. అక్కడికి వచ్చిన వారితో చనువుగా ఉంటూ పబ్ నిర్వాహకులు చెప్పినట్టు చేస్తున్నారు. ఆ తర్వాత బిల్లుపై కమిషన్ తీసుకొని ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నారు. ఇదే విషయాన్ని పోలీసుల ఎదుట చెప్పి ఆ మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. అయితే ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పబ్ లకు వెళ్లేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని.. ముక్కు ముఖం తెలియని మహిళలు పక్కకు వచ్చి కూర్చొని రకరకాల విన్యాసాలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. గతంలో బంజారాహిల్స్ లోని కొన్ని పబ్ లలో 175 మందిని ఇదే తరహాలో.. మాదాపూర్ లోని ఓ పబ్ లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# కెసిఆర్ ఫాంహౌజ్ ను ముట్టడిస్తాం..!



- మాజీ మంత్రి హరీష్ రావు, ప్రతాప్ రెడ్డి పై ఫైర్ అయినా నిర్వాసితులు
- తమ సమస్యలను హరీష్ రావు పట్టించుకోలేదని ఆగ్రహం
- తమ సమస్యల పరిష్కారానికి కెసిఆర్ చొరవ చూపాలని డిమాండ్

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 23 :**

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల ఉసురు ఊరకే పోదని, తవ సమస్యలను పలు మార్లు హరీష్ రావు దృష్టికి తెచ్చినప్పటికీ పట్టించుకోలేదని భూనిర్వాసిత గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

పచ్చటి పంటలు పండే భూములు లాక్కొని నిండా ముంచిన కేసీఆర్ ఫాంహౌజ్ ను ముట్టడిస్తామని బాధితులు హెచ్చరించారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ నిర్వాసిత గ్రామాల ప్రజా సమస్యలు పట్టించుకోవాలని స్పష్టం చేశారు. కన్నబిడ్డల్లా చూసుకుంటామని మాయ మాటలతో మా భూములు లాక్కొని బతుకులు ఆగం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా న్యాయం చేయకుండా ఆ పాపాన్ని కాంగ్రెస్ పై మోపడం సిగ్గనిపించడం లేదా? అని నిలదీశారు. గతంలో మాట కూడా మాట్లాడని హరీష్ రావు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నష్టపరిహారం చెల్లించామని చెప్పడం దురదృష్టకరమని, ఆయితే నిర్వాసిత గ్రామాల ప్రజల పేరుతో దోచుకున్న డబ్బుకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. తమ గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించి ఇప్పుడు దారి ఖర్చుల కోసం రూ 50 వేలు ఇచ్చామని చెప్పడం బాధాకరమని అన్నారు. ఉనికి కోసం అబద్ధపు, తప్పుడు ప్రచారం చేయొద్దని వారు హితవు పలికారు. నలుగురికి అన్నం పెట్టే రైతులం... కాగా ప్రస్తుతం పూట గడువని పరిస్థితుల్లో ఉన్నామని కంటతడి పెట్టారు. దిక్కులేని వాళ్లకు ఆ దేవుడే దిక్కని కాలం వెల్లదీస్తున్నట్లు తెలిపారు.

ఆయితే మూసికి మల్లన్న సాగర్ కు ముడిపెట్టి రాజకీయాలు చేయడం కాకుండా, కెసిఆర్, హరీష్ రావులు ముంపు గ్రామాల సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

మా బ్రతుకులు భాగం చేసిన బిఆర్ఎస్ నేతలు, బ్రోకర్లు, అధికారులు తమ జోలికి వస్తే బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మల్లన్న సాగర్ పేరుతో రూ వందల కోట్లు దుర్వినియోగం కాగా, తమకు సంబంధం లేకుండా నిధులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కేసీఆర్ మా సమస్యలు పట్టించుకోకుండా హరీష్ రావు, ప్రతాపరెడ్డి మాట్లాడడం ఏమిటని నిలదీశారు. తమ సమస్యల పరిష్కారానికి కేసీఆర్ ముందుకు వస్తే స్వాగతిస్తామని, అందుకు భిన్నంగా ఎవరు వేలుపెట్టినా ఊరుకోమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నర్సింహారెడ్డి, తోగుట మాజీ పిఎసిఎస్ చైర్మన్ కురకుల మల్లేశం, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పల్లె పహాడ్ మాజీ ఉపసర్పంచ్ రమేష్, స్వామి, రాములు లక్ష్మణ్ లస్కర్ సత్తయ్య, మల్లేశం, ధర్మారెడ్డి, లక్ష్మాపూర్ సత్తయ్య, శ్రీహరి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## నిర్వాసితులకు నిండాముంచిన బీఆర్ఎస్

- మాజీమంత్రి హరీష్ రావువి బూటకపు మాటలు
- పునరావాస కాలనీల్లో మీడియా సమావేశాలు పెట్టాలి
- ఇంకా యాభై ఐదు మందికి ప్యాకేజీలు రాలేదు
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ గుప్త

**జయభేరి, గజ్వేల్ ములుగు, అక్టోబర్ 23 :**

కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులను బీఆర్ఎస్ నిండాముంచిందని, మాజీ ముత్రిహరీష్ రావు బూటకపు మాటలు మాని పునరావాస కాలనీల్లోకి వచ్చి నిర్వాసితుల గోసాలు చూడంలంటూ ములుగు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ గుప్త తెలిపారు. కొండపోచమ్మ సాగర్ భూనిర్వసితులకు మాజీ మంత్రి హరీష్ రావు అండగా ఉంటాడని, మంపు గ్రామాలను దత్తత తీసుకుంటనని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాట ఇచ్చి మరిచారన్నారన్నారు. ఇంకా తునికి బొల్లారం పునరావాస కానీకి సమీపంలో నూతనంగా నిర్మాణం అవుతున్న పరిశ్రమాల్లో ముప్పై శాతం ముంపు బాధితులకే ఉద్యోగ ఉపాధి కల్పిస్తాం అని చెప్పాడన్నారు. అదేవిధంగా కుములోని మత్ససంఘకపై పూర్తి హక్కులు నిర్వాసితులే కల్పిస్తామని చెప్పాడని ఆయన గుర్తు చేశారు. ఇకనైనా హరీష్ రావు అసత్యపు ప్రచారాల మాని హరీష్ రావు పునరావాస కానీల్లో పర్యటనకు రావాలని తాము సన్మానాలతో స్వాగతం పలుకుతామని,నిర్వాసితుల గోస మీకు చెప్పుకుంటమన్నారు. అంతేకాక అక్కడో ఎక్కడో కాదు పునరావాస కానీలోనే పత్రిక సమావేశాలు నిర్వహించి మా బాగోగుల గూర్చి మాట్లాడందని ఆయన తెలిపారు. కరోనా కష్టకాలంలో దేశ స్తంబించిపోతే నిర్వాసితులకు మాత్రం ఏలాంటి నిబంధన లేకుండా గ్రామాల నుండి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి నిర్వాసిత కుటుంబీకుల సామాన్లను బయా పడవేసి గృహాలను కూశాదని ఆయన అనేధన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొండపోచమ్మలోని చేపలపై పూర్తి హక్కులు మీకేనని చెప్పి, కనీసం ప్రాజెక్ట్ ని సందర్శనకు వెళ్ళే అవకాశం లేకుండా రహదారిని మూసివేశారని వారు ఆపదని వ్యక్తం చేశారు.


## Change of name

I, PENDEM MOHAN AKHILESH, S/o PENDEM MOHAN, R/o 2-19-78/50/1, Plot No.50, Sri Sharada Nilayam, High Court Colony, Lakeview Enclave, Near Kalayan Puri Community Hall, Kalyanpuri, Uppal, Medchal Malkajgiri Dist., TS. hereby inform that my daughter **PENDEM SHLOKANVITHA** have appeared and **passed 10th class in the year 2024** from Jonson Grammar school, ICSE Hyd, for the indian school Certificate Exams, New delhi, issued Certificate on 06/05/2024. while issuing pass certificate and statement of marks, wife name was wrongly mentioned as **LATHA PENDEM** instead of **PENDEM LATHA AKHILESH**. So Correct the name in pass certificate and statement of marks. Request to put candidate name, father name and mother name as per Birth Certificate of the candidate.

# అక్రమ నిర్మాణాలకు అడ్డ దమ్మాయిగూడ

## పట్టించుకోని మున్సిపల్ కమిషనర్..!?

- టౌన్ ప్లానింగ్ లో రాజ్యమేలుతున్న అవినీతి
- జోరుగా అక్రమ నిర్మాణాలు.. దమ్మాయిగూడ మునిసిపల్ అడ్డ..
- అక్రమ నిర్మాణాలకు దమ్మాయిగూడ మున్సిపాలిటీ అడ్డాగా మారింది.టౌన్ ప్లానింగ్ అధికారులు కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఉన్నతాధికారులు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఫిర్యాదులు అందుతున్న.... ఎందుకు మౌనంగా ఉంటున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



**జయభేరి, కీసర అక్టోబర్ 23:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే అక్రమ నిర్మాణాలని సహించేది లేదని చెబుతున్న దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ సైతం నిర్లక్ష్యం వ్యవహారింసున్నారు. అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయని విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డ్ ప్రజా సాయి గార్డెన్ వెళ్లే మెయిన్ రోడ్ లో అక్రమ కమర్షియల్ షట్టర్ల నిర్మాణం చోటు చేసుకుంటున్నాం. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ విషయం తెలియట్లేదా? పై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు, దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు బహిరంగంగా డిమాండ్ చేస్తున్నారు.






# అమ్మ కూరగాయల ధరలు ఎట్లున్నాయ్..!

- అందరూ బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలికిన మాజి మంత్రి..
- సిద్దిపేట ఎమ్మెల్యే,మాజి మంత్రి హరీష్ రావు

**జయభేరి, గజ్వేల్ వర్గల్, అక్టోబర్ 23 :**



సిద్దిపేట నుంచి హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో ఉన్న గజ్వేల్ పాతురు కూరగాయల మార్కెట్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు సందర్శించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు రైతుల దగ్గరికెళ్లి ఆప్యాయంగా పలకరించారు. వారి బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద వారు కూరగాయలు కొనుగోలు చేశారు.గతంలో తామంత రోడ్డుపై కూరగాయలు విక్రయించే వారిమని, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వనికిపోయే వారిమని, తాము పడుతున్న కష్టాలు చూసిన హరీశ్‌రావు సార్.. తమ కోసం మార్కెట్ నిర్మించి, జీవన ఉపాధి చూపించారని ఆనందం వ్యక్తం చేశారు. నమ్ముకున్న జనాలకు ఏ కష్టం వచ్చినా ముందుండి తీర్చే నాయకుడు హరీశ్‌రావు సార్ అంటూ ప్రశంసించారు.





## ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

- స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

చర్లపల్లి డివిజన్ సాయి వెంకట్ ఎంక్లేవ్ కి చెందిన బాణాల నవీన్ కుమార్ కుమారుడు నిఖిల్ చారి ESI మెడికల్ కాలేజీ సనత్ నగర్ ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/ రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో BRS పార్టీ నాయకులు నేమూరి మహేష్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కనక రాజు, సార అనిల్, కాలనీ వాసులు, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "స్వచ్ఛ బోడుప్పల్" ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు

- నూతన పారిశుద్ధ్య వాహనాలు ప్రారంభించిన మేయర్, కార్పొరేటర్లు
- కార్మికులకు వాహనాలు అందించిన కార్పొరేటర్ సింగిరెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

స్వచ్ఛ బోడుప్పల్ లక్ష్యంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో నూతన పారిశుద్ధ్య వాహనాల ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గౌరవ శ్రీ తోటకూర అజయ్ యాదవ్, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, కొత్త దుర్గమ్మ పాండు గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, చీరాల నర్సింహా, పాల్గొని పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. స్వచ్ఛ బోడుప్పల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేసేమని, ప్రజలు ఇంట్లో వెలువడి చెత్త మున్సిపల్ వాహనాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృపా సాగర్, జంగారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి సహకరించిన దాతలకు సన్మానం

- ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జెల్ల మల్లేశం




**జయభేరి, గజ్వేల్ వర్గల్, అక్టోబర్ 23 :**

ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను సన్మానించినట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జెల్ల మల్లేశం ముదిరాజ్ పేర్కొన్నారు. తునికి ఖాల్సాలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు భక్తులు, ముదిరాజులు, దాతల సహకారంతో విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ మహోత్సవాల్లో పెద్ద ఎత్తున ప్రముఖులు, భక్తులు, సమీప గ్రామాల ప్రజలు పాల్గొని భాగస్వాములవ్వడం సంతోషంగా ఉందని వివరించారు. కాగా మొదటగా తాజా మాజీ సర్పంచ్ సంధ్యా జానీని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించగా, ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీరాం నర్సింలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతునీ కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కు అందుచేత

- సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం.
- పార్టీ నిధుల నుంచే ప్రీమియం చెల్లింపు.



**జయభేరి, గజ్వేల్ (కుకునూర్ పల్లి), అక్టోబర్ 23 :**

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తున్నదని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. కుక్కునూరుపల్లి మండలంలోని మేదినిపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిస్టాపురం నరసయ్య కుటుంబ సభ్యులకు రెండు లక్షల చెక్కును మృతుని భార్య అకవ్వకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నిధుల నుంచి ప్రీమియం చెల్లిస్తున్నదని. దురదృష్టవశాత్తూ ఎవ్వరైనా చనిపోతే.. అతడి కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుంటున్నది తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తంగా 363 ప్రమాద బీమా చెక్కులను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ఎంపీపీల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిస్కా అమరేందర్, రాష్ట్ర ఎన్ఆర్ఈజీఎస్ సభ్యురాలు కోలా సద్గుణ రవి,సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ దశరథం, ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు లగిశెట్టి కనకయ్య, అహ్మద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాగర్, సంపత్, లింగం, శేఖర్ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.





## రావాడలో పల్లె పిలుస్తుంది కార్యక్రమం

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో రావాడ గ్రామ పంచాయతీ నందు బుధవారం మండల వ్యవసాయశాఖ అధికారులుచే పల్లె పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయశాఖ అధికారి సిహెచ్ చంద్రవతి సెంద్రియ పద్ధతిలో పండిస్తున్న పంట పొలాలను పరిశీలించి పంట చెదలు పట్టకుండా వాడవాల్సిన పద్ధతులు, పిచికారీ గురించి రైతులకు వివరించారు అలాగే వరి పంటలో స్థుల మరియు స్థుల పోషకాలు నివారణకై తెల్ల జిల్లెడ ఆకుల ద్రావనాన్ని తయారు చేసే విధానాన్ని ఎలా చెయ్యాలో తయారుచేసి చూపించారు. ఈ ధ్రావణం ముఖ్యంగా పోటాషియం దోతి నివారణకు ఉపయోగించాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రావాడ సర్పంచ్ మొటూరు సన్యాసినాయుడు, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ చంద్రవతి, విఏఎలు గౌతమీ, అనిత, జాస్మిన్, గ్రామ ప్రజలు పాలొగొన్నారు.




## అయ్యప్పా నామస్మరణతో మారు మ్రోగుతున్న పల్లెల్లో స్వామి పిఠాలు



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో ఏ పల్లెలో చూసిన ఇప్పుడు అయ్యప్పా, స్వామి,స్వామిశరణం అనే పదాలే వినపిస్తున్నాయి. కార్తీకమాసంలో అయ్యప్పా మాల ధరించి 41 రోజుల నిష్ఠతో దీక్ష ముగుంచుకొని శబరిమాలకి స్వామిలందరు ఇరుమూడితో ప్రయాణం అవ్వుతారు.ఈ ఏడాది పరవాడ గ్రామంలో నాయుడు గురుస్వామి,శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో సుమారు 50 మంది వరకు ఎక్కవ శాతం యువకలు అయ్యప్పమాలను ధరించీ అయ్యప్పా దీక్షను పునారు అలాగే మండలంలో శ్రీ అభయాంజనేయ మణికంఠ శబరిపీఠంలో 18 మంది అయ్యప్ప స్వామి మాల ధారణ చేపట్టారు. బుధవారం ఆశ్వియజ చతుర్దశి కావడం, అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజు కూడా కావడంతో భక్తులు అయ్యప్ప స్వామి మాల ధరించారు. గురు స్వామి ఒలిశెట్టి అప్పలరాజు 18 మంది భక్తులకు ఉక్కునగరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలలు వేయించారు. అయ్యప్ప మాల ధారణ సందర్భంగా ఉక్కునగరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి నామస్మరణతో మారు మ్రోగింది. మాల ధరించిన భక్తులు అక్కడ గురు స్వామి ఆశీస్సులతోపాటు అప్పలరాజు గరుస్వామి ఆశీస్సులను కూడా అందుకున్నారు. 18 మంది అయ్యప్ప స్వామి భక్తులు కఠోర దీక్షతో 41 రోజులు పాటు మాలధారణ చేపట్టనున్నారు.

## పత్తి రైతులకు ఆర్డీవో సలహాలు



**జయభేరి, దేవరకొండ :**

పత్తిని తీయడంలో జాగ్రత్తలు పాటిస్తే..పత్తి బంగారంగా మారుతుందని దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవరకొండ వెంకటేశ్వర నగర్ వ్యవసా మార్కెట్ ప్రాంతాలలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ పత్తికి మద్దతు ధర 7521 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందని, పత్తి రైతులందరూ సలహాలు సూచనలు పాటించి మద్దతు ధర పొందాలని అన్నారు. పత్తిని కొనుగోలు చేయుటకు మీకు అందుబాటులో సిసిఐ భారత పత్తి సంస్థ వారిచే కొండమల్లేపల్లిలో రెండు జిన్నింగ్ మిల్లులు, పీఏ పల్లి మండలంలో రెండు జిన్నింగ్ మిల్లులు, గుండ్లపల్లి డిండి మండలంలో ఒకటి, చింతపల్లి మండలం నందు నాలుగు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని. పత్తి రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను మాత్రమే పత్తిని అమ్మాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రంలో సిసిఐ వారు నాణ్యత ప్రమాణాలతో కూడిన తేమ 812శాతంతో కూడిన పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తారని అన్నారు. రైతులకు సీసీఐ కొనుగోలు కేంద్రాల వివరములు, పత్తి అమ్మకం వివరములు మరి ఏమైనా సందేహాలు, సలహాల కొరకు 8897281111 వాట్సప్ హెల్ప్ లైన్లు సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎం శ్రీనివాస్ రావు, కే కోటేశ్వరరావు, ఎం కిరణ్ కుమార్ మార్కెట్ కమిటీ కార్యదర్శి, ఎస్ వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు బహుమతులు



**జయభేరి, దేవరకొండ :**

విజయదశమి,రాఖీ పౌర్ణమి పండుగల సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చి రాష్ట్రంలోనే దేవరకొండ డిపో మొదటి స్థానంలో నిలిచిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి సజ్జనర్ ఆదేశానుసారం ఆర్ ఎం మాధవి బుధవారం దేవరకొండ డిపోలోని కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపి డిపోలోని కార్మికులందరికీ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు అంద చేశారు.

# నేను చిన్నప్పుడు చైతన్యపురిలో ఉన్నా..!

**జయభేరి, హైదరాబాద్ :**




మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కొంతమందికి ఐదువేల రూపాయలు ఇస్తే సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి అంటున్నారట..తెలంగాణ ప్రజలు ఆకలినైనా భరిస్తారు కానీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టరు. నేను ఇక్కడ పర్యటించినప్పుడు ఒక తొమ్మిది నెలల గర్భిణీ స్త్రీ ఇళ్లు కూలగొడితే ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించింది. మొన్న జరిగిన ప్రెస్ మీట్ లో సీఎం మాట్లాడుతూ 141 కోట్లు డిపిఆర్ గురించి కేటాయించామని రిపోర్టుకు 18 నెలల సమయం పడుతుందన్నారు. డి పి ఆర్ కే అంత సమయం పడితే మా బీదల ఇండ్లను ఇంత తొందరగా ఎందుకు కూల్చి వేస్తున్నారని అడుగుతున్న.. గత ముఖ్యమంత్రి 10 సంవత్సరాలు పరిపాలించిన మూసిని ప్రక్షాళన చేయడానికి చేత కాలేదు. మీరు జీడిమెట్ల కంపెనీల రసాయనాలను, డ్రైనేజ్ నీళ్లను మూసిలో కలవకుండా చూడాలని, దీనికి కేవలం 5000 కోట్ల రూపాయలు మాత్రం సరిపోతాయి.. అలా చేస్తే మూసిలో మంచినీళ్లు ప్రవహిస్తాయి. డి పి ఆర్ తయారు కాకముందే ఫణిగిరి కాలనీ, సత్యనగర్, వినాయకనగర్ కాలనీలలో డ్రోన్ తో సర్వే చేసి ఎలా మార్కింగ్ చేస్తారని ప్రశ్నించారు. పత్రికలలో కోట్ల రూపాయలతో మూసి గురించి ప్రకటనలు ఎందుకు ఇస్తున్నారు.

హైదరాబాదులో ఉన్న చెరువులను ఒకసారి సందర్శించాలని, వాటి పరిస్థితి ఎలా ఉందో చూడాలని కోరుతున్న. మూసి ఇక్కడ 260 మీటర్ల వెడల్పు ఉంది, కానీ వేరే ప్రాంతాలలో కేవలం వంద మీటర్లు ఉంది. ఇక్కడ ఉన్న ఇండ్లన్నీ అక్రమంగా కట్టుకున్న వేనని సీఎం అంటున్నారు. RBX అని మార్క్ చేసిన భూములు ప్రైవేటువి కాకపోతే నేను ముక్కు నేలకు రాస్తా. కొంతమంది మూసి బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి చాలా బాగా ఉన్నాయి అని చెప్పిస్తున్నారు. మూడంతస్తుల ఇండ్లను కూల్చి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని అనడం ఎంతవరకు సమంజసం.. కూకట్పల్లిలో అన్ని అనుమతులు ఉన్న ఇండ్లను కూల్చి వేసిన సంఘటనలో బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది,ఆమె ప్రాణాన్ని ఎవరు తెచ్చిస్తారు. కిరాయికి తీసుకున్న ప్రభుత్వ హాస్టళ్లకు కిరాయి కట్టకపోతే, యజమానులు తాళం వేసుకుంటే వారిని అరెస్ట్ చేయిస్తామని బెదిరించారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, మరి నీవు ఇప్పుడు ఏం చేస్తున్నావని ప్రశ్నిస్తున్నా.. అదాని వచ్చి నీకు 100 కోట్ల విరాళం ఇచ్చారని, అదే కోటి రూపాయలు బీదవారికి ఇస్తారా అని ప్రశ్నించారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులము కాబట్టే మేము ప్రజల తరపున మాట్లాడుతున్నాము. రేవంత్ రెడ్డి మీరు ఎన్నికలకు ముందు ఏం మాట్లాడారు, ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారు. నేను చిన్నప్పుడు చైతన్యపురిలో ఉన్నా, పెద్దవాళ్ళ కోసం మూసి పక్కన ఉండడానికి కూడా నేను రెడీ. ఎల్లుండి ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాలు మూసి బాధితులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# గ్రామ రెవిన్యూ సధస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

**జయభేరి, పరవాడ:**




మండల కేంద్రం అయ్యిన పరవాడలో బుధవారం గ్రామంలో భూసమస్యల పై రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్వో అంబేద్కర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో భూసమస్యలు పరిస్కారం చేసికోవడానికి ప్రభుత్వం నిర్వస్తున్న రెవిన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగంకరంగా ఉంటుంది అని అన్నారు. రీసర్వే లో భూ సమస్యలు ఏమి అయ్యిన ఉంటే అర్జీలు పెట్టుకోవచ్చు అని అన్నారు. అనంతరం భూ సమస్యలు పై వచ్చిన 131 అర్జీలను స్వీకరించారు. పరవాడ గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమణ జరగకుండా చూడాలని గ్రామస్తులు అర్జీలను సమర్పించారు.రీసర్వేలో భాగంగా భూముల విస్తీర్ణంలో గాని, హద్దులు గాని, వెబ్ ల్యాండ్ పేర్లు నమోదులో గాని జరిగిన పొరపాట్లను రీ సర్వే గ్రామసభ దృష్టికి తీసుకువచ్చిన రైతులకు వారి భూ సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలను చూపడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పైల వెంకట పద్మా లక్ష్మి,శ్రీనివాస్, సర్పంచ్ శిరపురపుఅప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు మండల ఎమ్మెర్వో అంబేద్కర్, డిప్యూటీ ఎమ్మెర్వో సురేష్నాయుడు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు,విఆర్వోలు, విఆర్ఎలు,సచివాలయ సర్వేయర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పశు గణన దోహదం



- అక్టోబర్ 25న శ్రీకారం చుట్టనున్న ప్రభుత్వం
- పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 23 :**

పశు సంపద ఉత్పత్తి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుగణన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ పాడి పశుసంవర్ధక శాఖ చర్యలు తీసుకుంటుండగా, ఈనెల 25 వ తేదీ నుండి ఇందుకు కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. గజ్వేల్ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పశుగణనలో భాగంగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు, గుర్రాలు, కుక్కలు, పిల్లులు తదితర 16 రకాల పెంపుడు జంతువుల వివరాలు సేకరించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ 4 నెలలపాటు కొనసాగనుండగా, గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలలో తమ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించి డిజిటలీకరణ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పశు సంపద రంగం మెరుగు పడుటకు, దేశ స్థూల జాతీయోత్పత్తికి సహకారం, వ్యూహాల రూపకల్పనకు పశుగణన ఎంతో దోహదపడుతుందని చెప్పారు. అయితే పశువుల జనాభా (పెంపుడు జంతువులు మరియు కోళ్ళు పక్షులు) వాటి జాతి, లింగం, వయస్సు వివరాలు సేకరించనుండగా, దేశ వ్యాప్తంగా సమగ్ర డేటాను సేకరించి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యల కోసం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని అన్నారు. కాగా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో తమ సిబ్బంది మీనా, హాజీ, గ్రామీణ ప్రాంతాలలో తమ పశు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించనుండగా, ఇందుకు సహకరించాలని వివరించారు.

# ప్రజాపాలన అంటూ నిర్బంధల పాలన కొనసాగించడం సిగ్గుచేటు

- రాష్ట ఉపాధ్యక్షులు వేముల రాజు

**జయభేరి, దేవరకొండ :**




ప్రజాపాలన అంటూ నిర్బంధల పాలన కొనసాగించడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకై ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకుంటారన్న సమాచారంతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,చిరుమార్తి లింగయ్య లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం దారుణం అని ఆయన అన్నారు.పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న ప్రజలు అని తెలిపారు.ఇంతటి నిర్బంధ పరిస్థితులను సృష్టించి నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు విలువ ఉండదు అని తెలిపారు.ఇదీ ముమ్మాటికీ అదానీ ఆదేశాల తో ముఖ్యమంత్రి రేవంత్ సాగిస్తున్న అరాచక పర్వం అని అన్నారు.పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజా సంఘాల నేతల అక్రమ నిర్బంధం దారుణం అని అన్నారు.నియంతృత్వ విధానాలతో ప్రజాభిప్రాయ సేకరణను మమ అనిపించి అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ముందుకెళ్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే మరణశాసనం రాస్తారు అని తెలిపారు.

## నేడే రక్తదాన శిబిరం



**జయభేరి, దేవరకొండ :**

పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా డీఎస్పి గిరిబాబు, సీఐ నరసింహులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కులా సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ స్టేషన్ కి ఎదురుగా ఉన్న లయన్స్ క్లబ్ కంటి వైద్యశాలలో గురువారం ఉదయం 9 గంటల నుండి రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని అన్నారు.

# గిరిజన దళిత సంఘాల ధర్నా

- బంజారా సినీ హీరో చందు నాయక్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ నియోజకవర్గం దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. డాక్టర్ నిర్లక్ష్యం కారణంతో ఒక కుటుంబం రోడ్డు మీద పడడం జరిగింది. డెలివరీ సమయానికి ఒక మత్తు ఇంజక్షన్ సరిగా ఇవ్వకపోవడంతో కడుపు ఉబ్బి కోమకు వెళ్లిపోవడం ఆపరేషన్ థియేటర్ నుంచి ఇబ్బందులు డాక్టర్లు వెళ్లిపోయారు. ఈ విషయాన్ని పై అధికార దృష్టికి తీసుకెళ్లిన చీమకుట్టినట్టు లేకపోవడంతో గిరిజన దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించినారు. సుధాకర్ వైఫ్ ఆఫ్ ఇందు కుటుంబానికి ఆదుకోవాలని అలాగే నిర్లక్ష్యం వహించినటువంటి డాక్టర్లపై చర్యలు తీసుకొని రిమాండ్ చేసి సస్పెండ్ చేయాలని అన్నారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంతోమంది రోగులు వస్తూ ఉంటారు వైద్యం అందక ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కనుక అలాంటి జరగకుండా డాక్టర్లను పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య,శ్రీను, ప్రభు, శంకర్, శివ, గణేష్, గోపి, రాజు, హనుమంతు, జ్యోతి, కవిత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# మూవీభేరి



# సంతానలేమి సమస్యతో బాధపడుతున్న

విక్రాంత్, చాందిని చౌదరి జంటగా నటిస్తున్న చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. సంజీవ్ రెడ్డి దర్శకుడు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్స్, నిర్వి ఆర్ట్స్ పతాకంపై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. బుధవారం కథానాయిక చాందిని చౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె కల్యాణి ఓరుగంటి అనే పాత్రలో కనిపిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగి తన జీవిత భాగస్వామిగా రావాలని కోరుకునే అమ్మాయిగా ఆమె పాత్ర సాగుతుందని చిత్ర బృందం పేర్కొంది. ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటున్న సంతానలేమి అనే సమస్యను వినోదాత్మక కోణంలో ఆవిష్కరించామని, రెగ్యులర్ షూటింగ్ జరుగుతున్నదని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంభాషణలు: కల్యాణ్ రాఘవ్, దర్శకత్వం: సంజీవ్ రెడ్డి.



# సెట్‌లో ప్రియురాలు..

బాలీవుడ్ స్టార్ కపుల్స్ ఐశ్వర్య రాయ్ – అభిషేక్ బచ్చన్‌లు విడిపోతున్నారంటూ గత కొన్ని రోజులుగా బాలీవుడ్ మీడియా కోడై కూస్తున్న విషయం తెలిసిందే. ధాయ్ అక్షర ప్రేమ్ కే సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట దాదాపు ఏడేళ్లు డేటింగ్‌లో ఉండి 2007లో పెళ్లి చేసుకున్నారు. అయితే 17 ఏండ్లు కలిసి ఉన్న ఈ జంట విడిపోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరోయిన్ నిమ్రత్ కౌర్‌తో ప్రేమలో పడిన అభిషేక్ బచ్చన్ గత కొన్ని రోజులుగా ఐశ్వర్యను దూరం పెడుతున్నట్లు తెలుస్తుంది. ఐశ్వర్యకు విడాకులు ఇచ్చి నిమ్రత్‌ను పెళ్లి చేసుకోనే ఆలోచనలో బిగ్ బీ తనయుడు ఉన్నట్లు సమాచారం. అభిషేక్ నటించిన ఇటీవల నటించిన చిత్రం దస్వి. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించింది నిమ్రత్ కౌర్. అయితే ఈ సినిమా టైం నుంచే వీరిద్దరు కలిసి తిరుగుతున్నట్లు తెలుస్తుంది. నిమ్రత్ కౌర్ కూడా 42 ఏండ్లు వచ్చిన సింగిల్‌గా ఉండడంతో ఆ బ్యూటీపై మోజుపడి తన భార్య ఐశ్వర్యరాయ్ కి విడాకులు ఇవ్వబోతున్నట్లు రూమార్స్ వస్తున్నాయి. అయితే ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు. కానీ, ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతోంది. మరోవైపు ఇటీవల అనంత అంబానీరాధిక మర్చంట్ పెళ్లి సమయంలో కూడా అభిషేక్ బచ్చన్ – ఐశ్వర్యరాయ్ విడాకుల ప్రస్తావన తెర మీదకు వచ్చింది. ఐశ్వర్య తన కూతురు ఆద్యతో కలిసి హాజరవ్వగా.. అభిషేక్ బచ్చన్ మాత్రం తన తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. పైగా ఈ వేడుకల్లో హీరో అమితాబచ్చన్ మాజీ ప్రేయసి రేఖతో ఐశ్వర్య చనువుగా వ్యవహరించిందంట. ఈ విషయం బచ్చన్ కుటుంబ సభ్యులకు నచ్చలేదని వార్తలు వినిపిస్తాయి.




# అమెజాన్ ప్రైమ్ లో తుగ్లక్ చిత్రం రిలీజ్

**హైదరాబాద్:** ఆస్కార్ అవార్డ్ విజేత ప్రముఖ గేయరచయిత అయిన చంద్రబోస్ తుగ్లక్ అనే చిత్రం ద్వారా నటుడిగా వెండితెరకు పరిచయం అయ్యాడు. ఈ చిత్రం అమెజాన్‌ప్రైమ్‌లో రిలిస్ అయి మంచి హిట్ టాక్‌తో దూసుకుపోతున్న సమయంలో చిత్రయూనిట్ మీడియతో ముచ్చటించారు, చంద్రబోస్ నటించిన విధానం రఘు కుంచెతో కలిసి చేసిన ప్రతి సన్నివేశాలు ప్రేక్షకుల్ని అలరించే కథ కథనం విషయంలో దర్శకుడు జయం ప్రణీత్ ప్రతి సన్నివేశాన్ని ఉత్కంఠ పరిచేలా చిత్రీకరించారు. సుమన్ శెట్టి కామెడీ కడుపుబ్బ నవ్విస్తుంది కొత్త వారైనా అందరూ కూడా తమ పరిధిలో ఆలరించారు జబర్దస్త్ శేషు శాంతి కుమార్ బస్టాప్ కోటేశ్వరరావు శేఖర్ చారి బాలకృష్ణ రాఘవేంద్ర కురుపు దాడి శేఖర్ సంగీతం మహేష్ ధీర, అనిల్ నందూరి సినిమాటోగ్రాఫర్ కిషోర్ కుమార్ విన్నకోట,నిర్మాత వర్మ గీత కాదా స్క్రీన్ ప్లే డైలాగ్స్ దర్శకత్వం జయ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com